
అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే కౌసర్

పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం


మొజంజాహిమార్కెట్ వద్ద..


అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్ శశికళ కృష్ణ

స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్


నివాళులర్పించిన మమతాగుప్తా

భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతి సందర్భంగా చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం నియోజకవర్గాల్లోని ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. డా. అంబేడ్కర్ యావత్ దేశానికి స్ఫూర్తిప్రదాత అని ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సభ్యులు, యువకులు పలు కూడళ్లలో అంబేడ్కర్ చిత్రపటాలు ఏర్పాటు చేసి నివాళులర్పించారు.

– చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం


నివాళులర్పించిన డి.గోపాల్‌జీ, చంద్రశేఖర్


జయంతి వేడుకల్లో వినయ్‌కిషోర్ యాదవ్, అనీల్ (సోను), బర్ల శ్రావణ్‌కుమార్


నివాళి అర్పిస్తున్న శ్యాంరావు ముదిరాజ్, శ్రీహరి, సత్యనారాయణ


ఎస్సీనగర్‌లో దండు సురేందర్ మాదిగ, పెంజర్ల శ్యాం కుమార్ మాదిగ


జియాగూడ ఎంబీఎన్ఆర్‌లో..


భీమ్‌నగర్‌లో బీఆర్ఎస్ గడ్డం శ్రీనివాస్ యాదవ్, నరహరి చారి, కిశోర్‌కుమార్, హేమంత్ నివాళి


ఉప్పుగూడలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఆకుల శ్రీనివాస్


బాలాజీనగర్‌లో జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కౌసర్ తదితరులు


వేడుకల్లో మాజీ కార్పొరేటర్ ఉదయ్‌కుమార్


జంగమ్మెట్‌లో..


పురానాపూల్‌లో..


ఫలక్‌నుమాలో..


తూంబండలో నివాళులర్పిస్తున్న చిరంజీవి, పొన్న శ్రీనివాసారావు


గుడిమల్కాపూర్‌లో బీజేపీ నాయకుడు దేవర శ్రీనివాస్..


పూలమాల వేస్తున్న చంటిబాబు


జయింతి వేడుకల్లో మహార్ ఎస్సీ సమాజ్ గోషామహల్ అధ్యక్షులు మనోహర్ గైక్వాడ్


రక్తదాన శిబిరంలో రవినంద, మేఘన్‌కుమార్, శశికాంత్, కిరణ్


జయంతి వేడుకల్లో పాల్గొన్న శాంతిదేవి


మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు


నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకుడు అరుణ్‌కుమార్ తదితరులు


టోలిచౌకీలో...

నివాళి అర్పించిన ఇమాంపురాల బాబు, శేఖర్‌రెడ్డి, శ్రీధర్‌సాగర్


నిలోఫర్‌లో..


అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన డాక్టర్ ఎస్ఎం.ముజీ హుస్సేని


గాంధీభవన్‌లో..


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నరేష్


మాసాబ్ ట్యాంక్ ఎస్ఎండీసీలో..


గౌలిపురా నల్ల పోచమ్మ దేవాలయం సమీపంలో..

కమనీయం.. శ్రీనివాసుడి కల్యాణం


కల్యాణం జరిపిస్తున్న పండితులు

లంగర్‌హౌస్: శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కల్యాణం కనుల పండువగా జరిగింది. గరుడ వాహనంపై స్వామి వారు తరలిరాగా భక్తులు దర్శించి తరించారు.లంగర్‌హౌస్ త్రివేణి సంగం ఒడ్డున వెలిసిన జానకి సమేత వీర వెంకట విజయ రాఘవ స్వామి మఠ ఆలయంలో శ్రీరామనవమి పురస్కరించుకొని వసంత నవ రాత్రి బ్రహ్మోత్సవాలు వీనుల విందుగా సాగుతున్నాయి. పీఠాధిపతి 1008 రాహుల్‌దాస్ బాబా ఆధ్వర్యంలో వేదపండితులు రాజనర్సింహాచారి గోవింద నామావళి, శ్రీనివాస కల్యాణం నిర్వహించారు. అనంతరం కల్యాణ శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడితో పాటు గరుడ వాహనంపై వెంకటేశ్వరుడిని ఊరేగించారు.

రోడ్లపై సామగ్రి.. రాకపోకలకు ఇబ్బంది


షేక్‌పేట్ బస్టాప్-టూంబ్స్ చౌరస్తా ఫుట్‌పాత్‌పై వేసిన భవన నిర్మాణ సామగ్రి

గోల్కొండ: భవన నిర్మాణ సామగ్రిని ఫుట్‌పాత్, రోడ్లపై వేస్తుండటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోందని వాహనదారులు వాపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లు కబ్జాకు గురవుతున్నారు. టోలిచౌకీ, నానల్‌నగర్, ఆసీఫ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌ల కబ్జాకు అదుపు లేకుండా పోతుంది. కొన్ని ప్రాంతాల్లో భవన నిర్మాణ సామగ్రిని ఫుట్‌పాత్‌లపై పెట్టుకోవడంతో పాదచారులు రోడ్డుపై నడవాల్సిన దుస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు, ట్రాఫిక్ పోలీసులు స్పందించి ఇలాంటి ప్రాంతాలపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

ఆస్పత్రుల వద్ద అన్నదానం


రోగుల సహాయకులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

గోల్కొండ: తాము నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని మరిన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు విస్తరిస్తామని ప్రముఖ సంఘ సేవకుడు సెకండ్ లాన్సర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహ్మద్ బషీర్ అన్నారు. ఆదివారం ఆయన ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాము అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి నేటికి సరిగ్గా 762 రోజులు అయిందని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో తోటి ఉద్యోగులు, దాతల సహకారం ఎంతో ఉందన్నారు. దాతల కోరికపై ఈ కార్యక్రమాన్ని ముమ్ముందు కూడా సాగించడంతో పాటు మరో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ

గౌలిపురా: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డల్లు సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా డల్లు యువసేన ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులకు నోట్ బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యాకుత్‌పురా నియోజకవర్గ ఇన్‌చార్జి రవి రాజ్, సీనియర్ నాయకులు రాజు యాదవ్, డల్లు శివ, సాయి కుమార్, శశి యాదవ్, నవీన్ పటేల్, చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు జానీ, సుశీల్, సాయి, ప్రశాంత్, రవి, చింటూ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా హైదరాబాద్ హెరిటేజ్ వాక్


వాక్‌లో పాల్గొన్న యువతీయువకులు

దూద్‌బౌలి: ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం పాతబస్తీ చార్మినార్ నుంచి చౌమహాల్లా ప్యాలెస్ వరకు హెరిటేజ్ వాక్ జరిగింది. ఈ సందర్భంగా హెరిటేజ్ వాక్‌లో పాల్గొన్న యువతీ యువకులకు మార్గమధ్యలోని పురాతన కట్టడాల చరిత్ర, ప్రాధాన్యతలను వివరించారు. దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ సహకారంతో ఐకోమాస్ ఇండియా సౌత్ జోన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వాక్‌లో డాక్టర్ రోహిణి, వేదకుమార్, ఐకోమాస్ ఇండియా కార్యదర్శి నితిన్ ఆర్.సిన్హా, డాక్టర్ వసంత శోభ, మధు పాల్గొన్నారు.

నియామకం


నియామక పత్రం అందుకుంటున్న శ్రీనివాస్ ప్రవీణ్

చార్మినార్: బహదూర్‌పురా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శిగా అలియాబాద్‌కు చెందిన శ్రీనివాస్ ప్రవీణ్‌ను నియమించినట్లు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మూసా ఖాసీం తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ప్రవీణ్ మాట్లాడుతూ.. బహదూర్‌పురా నియోజకవర్గంలో కాంగ్రెస్ పటిష్టం కోసం కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, జిల్లా అధ్యక్షులు మూసాఖాసీంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనీల్, మహ్మద్ అఖ్తర్, సయ్యద్ వసీం పాల్గొన్నారు.

పురస్కారాల ప్రదానం



సుల్తాన్‌బజార్: వసంతోత్సవం కవులు, రచయితలకు నూతనోత్సాహం కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కేవీ.రమణాచారి అన్నారు. నవ్య సాహితి సమితి, నవ్య నాటక సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వసంతోత్సవంలో రమణాచారి హాజరై వివిధ రంగాల్లోని ప్రముఖులకు నవ్య ఉగాది పురస్కారాలు ప్రదానం చేశారు. డాక్టర్ మాదిరాజు బ్రహ్మానందరావు (సాహిత్యం) డాక్టర్ రాధా సారంగపాణి (సంగీతం) డాక్టర్ కళా కృష్ణ (నృత్యం) కె.సారంగరావు (విద్యారంగం), అక్కిరాజు జనార్దన్‌రావు (పత్రికారంగం) పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నవ్యనాటక సమితి అధ్యక్షులు హేమరాజు విజయ్‌కుమార్, యువిఎల్ ఆనంద, హరినాథ్ బాబు, సుదామాల నిష్కల, లక్ష్మీమానస, సుధారాణి, బాలాజీ శర్మ పాల్గొన్నారు.

ఘనంగా మా భగవతి విశాల్ జాగరణ్



జియాగూడ: రహీంపురా అంబేడ్కర్ భవన్‌లో మా భగవతి విశాల్ జాగరణ్ ఘనంగా జరిగింది. వ్యవస్థాపక అధ్యక్షుడు హీరాలాల్, సలహాదారులు మోహన్‌లాల్, అశోక్ సింగ్, ప్రధాన కార్యదర్శి ముఖేష్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన జాగరణ్‌లో శ్రీరామ్‌దేవ్ భక్త సంఘం భాగ్యనగర్ గాయకుడు సుశీల్ గోపాల్ బజాజ్, రవిసింగ్, రాజన్ కుమార్, అనూప్‌కుమార్ భజనలు నిర్వహించారు. సుధీర్ సింగ్, విపిన్‌రాజ్ సింగ్, సచిన్ రాజ్, రామ్ సింగ్, ధన్‌రాజ్, కిషన్ సింగ్, గోపాల్, మోహన్, బలరామ్, పవన్ సింగ్, కిశోర్ కుమార్, మహేష్, ముఖేష్ పాల్గొన్నారు.

గోల్కొండ.. సందర్శకులతో నిండా



గోల్కొండ: గోల్కొండ కోట ఆదివారం పర్యాటకులతో కిటకిటలాడింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన పర్యాటకులతో గోల్కొండ కోట పర్యాటక శోభను సంతరించుకుంది. ఎండను సైతం లెక్క చేయకుండా పర్యాటకులు ఉదయం నుంచే టికెట్ కౌంటర్ ముందు బారులుతీరారు. నగరంతో పాటు వివిధ జిల్లాల నుంచి సందర్శకులు తరలిరావడంతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసింది.

అయ్యప్ప దేవాలయంలో పూజలు


పూజల్లో పాల్గొన్న భక్తులు

గౌలిపురా: గౌలిపురాలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం విష్ణు ఉత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

చాంద్రాయణగుట్ట: గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని శాలిబండ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ అందె శ్రీనివాస్ రావు వివరాల ప్రకారం.. ఫలక్‌నుమా వట్టేపల్లికి చెందిన షేక్ ఫైసల్(26), షేక్ ఒబేద్ బజాబర్(24), అన్వర్ అలీఖాన్(21) ఒడిస్సా నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి నగరంలో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. ఆదివారం శాలిబండలో విక్రయిస్తున్నారనే సమాచారంతో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జాకీర్ హుస్సేన్ నేతృత్వంలోని ఎస్ఐల బృందం ఆంజనేయులు, నర్సింహులు, ఎన్.నవీన్ నిందితులను అదుపులోకి తీసుకుని 10.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.